గోలకొండ పత్రిక

103546

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2131

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర పుష్య శు॥ ౧౨ బుధవారము (౪ జనవరి ౧౯౨౮) { సంచిక ౬౬

యాదవులుత్తమ వంశ సంజాతులు కారా?

న్యాయస్థానము నందభియోగము

మహాత్మాను నగరమందు గ్రామమందు నివజాతుల వారివద్దనుండి జమీందారీ కప్పములు వసూలుచేయు వాడుక కలదు. అచ్చటి ఖానూనులో "షరీఫ్" సంఘము వారు పన్నును యిచ్చుకొన నవసరములేదనియు "రజీలు" జాతివారి వ్యక్తులకే యుండుననియు వ్రాయబడి యున్నదట. మహాత్మాను రఫీయుద్దీన్ అను జమీందారు ఇట్టి పన్ను అహీర్ (గొల్ల యాదవ) కులమువారి వద్దనుండి రాబట్టు కొనుటకై సివిలు కోర్టులో నాయూరి గొల్లలపై దావా తెచ్చెను. అహీరు లందరు "రజీలు" సంఘమునకు జెందిన వారని జమీందారు వాదన మున్సిఫ్ ఈ యభియోగమును చక్కగా విచారించి యాదవులు "షరీఫ్" ఉత్తమ వంశసంజాతులని తీర్పు వ్రాసెను. లక్నో యొక్క సబ్ జడ్జీ యొద్దకు అపీలు జమీందారు పక్షమున దాఖలు చేయబడెను. ఆతడు ప్రయాగలో తనకు గల అనుభవము బట్టి అహీర్లు "రజీలు" జాతిలో చేర్చబడవలయునని తీర్మానించెను. అహీర్లు చీఫ్ జస్టిసు యొద్దకు పునరభియోగమును దాఖలు చేసిరి. మిష్టర్ వి. పి. సేథ్ బార్ ఎట్ లా హైదరుహుసేన్ సాహెబు బారిస్టరు అను నిరువురు సుప్రసిద్ధ న్యాయవాదులు నియోజితులైరి. జనవరి ౧౯౩౭ లో ఈ యభియోగము విచారింపబడును. యాదవులందరు విజయమునకై విశ్వప్రయత్నములను జేయుచున్నారు. యాదవులందరు స్వసంఘ విజయమునకై చందాలనిచ్చి తోడ్పడుచున్నారు.

సబ్ జడ్జీగారు తన తీర్పునందు అహీర్లను గురించి గలజ్ఞానమునే చేయుటకుగాని వింతటి ముఖ్యమైన అభియోగమునందు తీర్పు విధించుటకేగాని విషయమును సహేతుకముగా విచారించలేదు. శ్రీకృష్ణ పరమాత్ముని వంశమునకు జెందిన యదు వంశమునకు అహీర్లు జెందియున్నారు. మహాభారత కాలము నాడు యదువంశములు హిందూ దేశమునంతా పరిపాలించెను. అహీరు వంశము నేపాలుదేశమును ౬౦౦ సంవత్సరముల వరకు పాలించిరి. బుద్ధ పరమాత్ముడు అహీర యదు వంశమునకు జెందినవాడు. నేపాలును పాలించిన యదువంశపు రాజులతో వానికి సమీప బాంధవ్యము గలదు. దక్షిణ హిందూ దేశమునందు గూడ అహీరులు పేరు ప్రతిష్ఠలుగల ప్రఖ్యాతి వంశజాలు అనబడెడి స్వాన్ గర్ అహీరులు వారి పూర్వపు ఔన్నత్యమును చాటుచున్నవి. అహీరిగా అహీర్ వాడా అను రాజధానులు అహీర్ వంశము యొక్క పూర్వపు గొప్పదనమును చాటుచున్నవి. గుజరాత్ కాఠీయావాడు అహీర్ల పాలనమునందే యుండును. హిందూ దేశమునంతయు అహీర్లే ఏకఛత్రాధిపత్యముగా పాలించిరి. అహీర్లు (గొల్లలు) ఉత్తమ క్షత్రియ వంశజాలు యదువంశమునకు జెందినవారు. మహా భారతమునందు జెప్పబడిన నారాయణసేన అహీర్లతో నిండియుండెను. అహీర్ల యొక్క పూర్వపు ఔన్నత్యమును, ఉత్తమ క్షత్రియత్వమును, విస్మరించి సబ్ జడ్జీగారు అహీర్లు "రజీల్" వంశము అని నిరాధారమైన తీర్మానమును, జమీందార్ గారి పక్షపాతవ్యామోహ ప్రేరితులై వ్రాయుట విచారకరము. హైకోర్టువారు సరిగా విచారించి న్యాయము దయచేయుదురుగాక! చరిత్రాధారములు విశ్వసనీయముగా పరిగణింపబడుగాక!! యాదవులందరు తమ సామర్థ్యముని గనబరచెదరుగాక!!!

డాక్టరు అన్సారీగారి అధ్యక్షోపన్యాసము

(గత సంచిక శేషము)

అస్పృశ్యత

ప్రస్తుతమున నిమ్నజాతులు లేక అస్పృశ్యులను గూర్చి మాత్రమే నేను కొద్దిగ తెలుప గోరెదను. ఈ సమస్యను పరిష్కరింపవలసిన బాధ్యత ప్రధానముగా హిందూ సోదరులపైననే యుండినను భారతీయులందరును గూడ దీనిని గూర్చి శ్రద్ధబూనవలసియే యుండును. దేశమున నధిక సంఖ్యగల యొక తెగవారు సాంఘికముగను రాజకీయముగనుగూడ చాల కష్టములను పాల్పడుచున్నప్పుడు మన ముపేక్షించినచో దేశాభివృద్ధికి నిరోధము కలుగక మానదు.

కాంగ్రెసువారిలో నైకమత్యము

ఈ రీతిగా దేశమునందు సాంఘిక సామరస్యమును మరల నెలకొల్పుట యెంత ముఖ్యమో, విశాల దృష్టితో కాంగ్రెసును సంస్కరించుట గూడ నంత ముఖ్యమే యగును. ఇప్పుడు భారత స్వామి సంఘమువారు చేసిన యేర్పాటులవలన సాంఘిక సమస్య పరిష్కరింపబడెను. గాన కాంగ్రెసు సభ్యతయందు ప్రజలకో వ్యక్తిని కలిగించుటకును, అన్ని పక్షముల వారును కాంగ్రెసులో చేరునట్లు ప్రోత్సాహము కలిగించుటకును మనము ప్రయత్నింపవలెను. కాంగ్రెసులో చేరి దేశమునందలి యితర మతములవారితో కలసి సమానముగా పనిచేసిననేగాని మహమ్మదీయ సంఘమునకు మేలు కలుగదని వారిప్పుడు గ్రహింపగలిగిరి. కాంగ్రెసు ద్వారా జాతీయ కార్యములను నెరవేర్చుటలో తాము చేయవలసిన సేవను చేయుటకు మన దేశమునందున్న అన్ని మతములవారును పట్టుదలతో సాకరించుటకు నొకరధికమగు నుత్సాహముతో చూపగలరని నేను కోరెదను. ప్రతి దేశమునందును భిన్నాభిప్రాయము లుండక మానవుగాని వానిగూర్చి పోరాడవలసిన స్థానము భారత దేశమునందలి రాజకీయ సంఘములన్నిటిలోను ప్రధానమగు భారత జాతీయ మహాసభా స్థానమే. ప్రతి పక్షమును తన దృష్టినము గూర్చి మహాసభవారికి నచ్చజెప్పి అధిక సంఖ్యాకులు తన విధానము నామోదించునట్లు చేయుటకు సంపూర్ణావకాశము కలదు. దేశమున చాల పక్షము లేర్పడుటవలన కలిగిన కలవరమునకు యిదే కల్యము గూడ కలుగును గాని వానివలన జనాభివృద్ధికి ప్రయత్నించుట యసాధ్యమగును. కావున విభేదాభిప్రాయములను మనము ప్రదర్శించుటకంటె అనుకూలాంశములను గూర్చియే శిక్షణగా పనిచేయవలెను.

శాసనసభలలో నైకమత్యము

శాసన సభలలో పనిచేయుటను గూర్చి కాంగ్రెసు మహాసభవారు చేసిన నిర్ణయమునే కాంగ్రెసువా రనుసరించుచున్నచో నైకమత్యముతో పనిచేయుటకు మహాధారము కాగలదు. అట్లు కలసి పనిచేయుటకు నిర్ణయములలో నైన మాప్పిలవసర మని యొకరికొకరు తోచినచో, వారు మహాసభలో తమ అభిప్రాయములను స్పష్టముగా తెలుపవచ్చును గాని నాయింగూర్చి కాంగ్రెసుగా తీసుకొనబడిన నిర్ణయములకు లోబడియే వారు నడుచుకొనవలెను.

గాయము కలిగినది

భారతదేశ రాజకీయాభివృద్ధికి పరిమితిని, కాలమును బ్రిటిషు దేశమే నిర్ణయింపవలెనను హాస్యాస్పదము, లోకజ్ఞానము అన్ని గౌరవములు గల భారతీయ లెవరును నెన్నడును అంగీకరింపజాలరు. మన ఆశ్వాసములు మనకు తెలిసియున్నంత బాగుగా మరెవ్వరికిని తెలియవు. కావున స్వపరిపాలనా స్వరూపమును నిర్ణయించుటలో నిజమైన నిర్ణయము మన యిష్టానుసారమే జరుగవలెను, ఈ సూచనలను బ్రిటిషు దేశీయు లామోదింప వలసినదను విల్లును సంఘమును యీ విశేష దేశీయులు బహిష్కరించినట్లు యీ విచారణ సంఘమును భారతీయులందరును బహిష్కరింప వలెనని యే కాంగ్రెసు మహాసభవా రాదేశము నొసంగవలసి యుండును గాని వేరొక పద్ధతిని వారెంత మాత్రము గీకరింప జాలరు. భారతీయుల అభిప్రాయములను కేవలము విస్మరించి నియమింపబడిన యీ విచారణ సంఘముతో కాంగ్రెసువారెట్టి సంబంధమును కలిగించు కొనజాలరు.

స్వరాజ్య విధానావశ్యకత

భారతదేశ స్వరాజ్య విధానమును మనము సిద్ధపరచుట శ్రేయస్కరము. ఈ విధానము ముసాయిదా సిద్ధము కాగానే దానిని గురించి ఆమోదించుటకు దేశమునందలి అన్ని పక్షముల ప్రతినిధుల నాహ్వానించి జాతీయ సభను (నేషనలు కన్వెన్షను) సమావేశపరుపవలెను.

వంగరాష్ట్రమున నిర్బంధితులు

ఏ దేశమునకైనను స్వాతంత్ర్యమును గోల్పోవుటకంటె మించిన కష్టము మరేమియు నుండలేదు. స్వాతంత్ర్యము గల దేశములలో ప్రజలు దేశభక్తి కలిగియుండుట మిక్కిలి శ్లాఘనీయమని ప్రశంసించబడుచుండగా అదే దేశభక్తి పరాధీన దేశములలో నా దేశభక్తియే రాజద్రోహమను నపరాధముగా నెంచబడుచున్నది.

వంగరాష్ట్రమునందు బందీలుగా నుంచబడిన దేశభక్తి కలిగియున్నారను కారణముననే వారిని విచారణ లేకుండ నిర్బంధించినారు. విచారణయును ప్రకటన యున్ననైన జరుపలేదు. కారాగృహములలో నున్న వారికి ఆహారవసతులు లేకుండ చేసినారు. వారిని అన్యాయముగా నిర్బంధించి యుంచుట వంగరాష్ట్రమునందు యిట్టి ప్రాచీన మనస్తత్వముతోనే ప్రభుత్వమువారు వ్యవహరించుచున్నారు. [illegible] న్యాయమును గూర్చిన భావములు [illegible] జైలులో నిర్బంధింపబడిన వారిని చెప్పబడుచున్న [illegible] నందే నాగరికతకు మార్గదర్శకులని చెప్పుకొనుచున్న వారే యిప్పుడు వంగరాష్ట్రమునందు విపరీత ధనమును ప్రదర్శించుచున్నారు. [illegible] ప్రజలు దా[illegible]


రతనము వారు ప్రతినిముషము వారిని వత్యంత కష్టతర బాధలకు ప్రజల మానసములందున్ని కష్టములు ప్రాణములు మున్నగునవి నేను వారించినను సహా వృద్ధిని వున్నారు.

ఇతర యూనియనుల సమస్యలు విదేశీయుల సమాజమునందు నున్న భారతీయ జాతి సమస్యను సంబంధములు. దేశీయుల నష్టములు కలిగించుటకుపు నరసంహారము [illegible] విదేశములలో నున్న భారతీయులలో ఘోరమైన స్వదేశము నకు రాకుండ బాధింపగా నిరోధింపగలిగినవారు. అన్ని దేశములందు భారతీయ [illegible] సమస్య విషయమై అన్ని సంఘముల ప్రతినిధుల [illegible] సమస్యను [illegible] సూచించవలసినది. [illegible] విధానము [illegible] ప్రయత్నము [illegible] సమస్యల విషయమై [illegible] ప్రకటింపబడిన [illegible] తొలగవలెను.

జాతీయ ఆరోగ్యము

భారతదేశ [illegible] ప్రజలు [illegible] కటికలు. అందరి [illegible] ఆరోగ్యము [illegible] కాంగ్రెసువారు [illegible] ద్రవ్యము అవసరమై యున్నది.

[illegible]




దేశమునందు ఉన్న వారము [illegible] [illegible]

ను సరే, వారి కుటుంబములవారు తిండిలేక మాడుచున్నను సరే, ప్రభుత్వాదాయమునకు లోటు రాకూడదు. కావున వారు మద్యపాన నిషేధమునకు సమ్మతించరు. గ్రామములోను పట్టణము నందును గూడ ప్రసవ సమయమునందును బాల్య దశయందును కలుగుచున్న మరణముల సంఖ్య అతి హెచ్చుగనున్నది ఈ విషయమున మనము వెంటనే శ్రద్ధవహింపవలసి యున్నది.

అతి ముఖ్యతమమగు మనుష్య శరీర పరిశ్రమయే. కొంత ధనమును, తెలివియును గల నవీనులును, అదికాక లున్నవారును శరీర పరిశ్రమయందు కొంచెమైన శ్రద్ధ వహించుటలేదు. ప్రజలు తిను మాంసవిత్త ప్రాణములను కొనసాగుటకు అశక్తులై పనులపై సాధారణ పడవలసిన దుర్గతికి వచ్చుచున్నారు. ఈ పరాధీన భావము దేశమునందంతట వ్యాప్తిగ వెందియున్నది. పూర్వ కాలమందుండిన అఖాడాలు తాలింఖానాలు మున్నగు శరీరశాస్త్రాత్మక సంస్థలు అదృశ్యమైనవి. జాతీయ ఆత్మ గౌరవమునకు ముఖ్యతమమగు ఆత్మవిశ్వాసముగూడ వీనితో నంతరించినది. ప్రజల ఆరోగ్యమును కాపాడు నిమిత్తము అఖాడాలను తాలింఖానాలను యేర్పరచుట మున్నగు పనులన్నిటిని చేయుటకెన్న ధనము హెచ్చుగ కావలసి యున్నది. ప్రజ జీవితమునందు యొక్క యేర్పాటు చెసినను ప్రస్తుత స్థితిలో యాంత్రికస్వతంత్రదేశావశ్యకతను అతి చాలియుండదు. ప్రభుత్వాదాయమునందధిక భాగమును ఈ విషయమునకు వ్యయపరచిననే గాని నిజముగ జాతీయ నిర్మాణ స్వభావముగల ఇట్టి సంస్థానములను ప్రారంభింపవీలులేదు. దేశీయుల అత్యధిక శరీర దౌర్బల్య స్థితియందుండునట్టు చెప్పినప్పుడు దేశ రక్షణ కలుగుటకు అవకాశము దొరకనేరదు వారు గ్రహించవలెను. ధనము వ్యయపరచి కందకములను త్రవ్వినను గాని వానిలో నిలువబడి పోరు సలుపుటకు మనుష్యు లుండవలదా? దేశీయుల పౌరుషమును ఆరోగ్యమును వృద్ధిపొందించిననే గాని నిజముగ దేశరక్షణ కలుగజాలదు.

సులోచనములు.



మన దేహమునకు మొకటి అలంకారవస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా: అట్టిముఖ్యవస్తువు రోగనివారకమై దోషనివారకమై నాందుట కెమకు యోగ్యులకు విశదమే గదా.

అవి మీ సౌభాగ్యమునకు హాని భూతమా యోచించితిరా? అట్టి కన్నుల యందట్టి రోగముండి ననా చాత్కారము సంభవించునట్టుండినా ఆత్మీయరక్షకని లోపుట కేపోటు, నిరు కారణము మీకున్న రోగము అను నివర్తించుమందు యెద్ది? ఈ రోగములు దూరమాత్రపు పరీక్ష సహితముతో చెప్పుట చాలాకష్టము ప్రకారము సులోచనములను మాబద్ధ మైనంత ప్రాయోజకముగా రావుల్ సులోచనములు కంపెని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు

కాంగ్రెసు కార్యక్రమము

సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము

హిందూ మహమ్మదీయ సఖ్యతావిధానము.

సైమను కమిషను బహిష్కారము.

స్వాతంత్ర్య తీర్మానము.

27 వ తేదీ మధ్యాహ్నము ఒంటిగంటలకు మరల దేశీయమహాజనసభ సమావేశమైనది. జాతీయ గీతములు పాడబడిన యనంతరము తీర్మాన కార్యక్రమ మారంభమయ్యెను.

బర్మాను వేరుచేయకూడదనుట

తరువాత మంగ్ మంగ్ జీ గారు బర్మాను వేరుచేయ గూడదను క్రింది తీర్మానమును సభయందు ప్రవేశ పెట్టిరి.

చివరెండు బిట్లోమా గారు తీర్మానమును బలపరచిరి.

పిమ్మట టి. ప్రకాశముగారు తీర్మానమున కనుకూలముగ మాటలాడిరి.

అటుతరువాత తీర్మానము తెలుగు, అరవముల లోనికి తర్జుమా చేయబడినది. తీర్మాన మేకగ్రీవముగ నామోదింపబడినది.

స్వాతంత్ర్య తీర్మానము

అటుతరువాత పండిత జవహరలాల్ నెహ్రూగారు సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును సభయందు ప్రవేశపెట్టిరి.

సాంబమూర్తి గారు తీర్మానమును బలపరచిరి.

తీర్మానము ఏకగ్రీవముగ నంగీకరింపబడినది.

వంగదేశ రాజకీయ ఖైదీలు

తరువాత జె. ఎం. దాసు గుప్త గారు వంగ దేశ నిర్బంధితుల గురించి తీర్మానమును గావింపగ ఎం. రంగస్వామి అయ్యంగారును హరిసర్వోత్తమ రావుగారును మాటలాడిరి. ఈ తీర్మానముగూడ ఏకగ్రీవముగ నంగీకరింపబడినది.

సైమన్ కమీషను

అటుపిమ్మట ఎస్. శ్రీనివాస అయ్యంగారు సైమను కమీషను బహిష్కారమును గురించిన తీర్మానము సభయందు ప్రవేశపెట్టిరి.

శ్రీమతి బిసెంటమ్మగారు తీర్మానమును బలపరచిరి. తీర్మాన మేకగ్రీవముగా నామోదింపబడెను.

తృతీయదిన సమావేశము

అఖిలభారత జాతీయ మహాసభ యొక్క తృతీయదిన సమావేశము 28 ఉదయము 9 గంటలకు జయజయధ్వానములతో ప్రారంభమాయెను. ప్రేక్షక స్థానములు చాలభాగము ఖాళీగ నుండినను ప్రతినిధి స్థానములు మాత్రము సంపూర్తిగ నిండిపోయెను. స్వచ్ఛంద సైనికులును, స్త్రీ స్వయంసేవకు రాండ్రును, శారదానికేతన విద్యార్థినులును జాతీయ గీతములబాడి సభాసదుల నానందింపజేసిరి.

అధ్యక్షులగు డా. అన్సారీగారు

1 దక్షిణాఫ్రికాలోని భారతీయులు

2 తూర్పు ఆఫ్రికాలో భారతీయులు

3 హిందూ ముస్లిము సఖ్యము

గూర్చిన తీర్మానము నుపపాదించిరి. అవి ఏకగ్రీవముగ నామోదింపబడెను.

జాతీయ మహాసభ మధ్యాహ్నము 4 గం-30 ని॥లకు తిరిగి సమావేశమై చాల ముఖ్యమగు తీర్మానములనుపపాదించి [illegible] కార్యక్రమము సాయంత్రము 7 గం-30 ని॥లకు ముగిసెను.

స్వదేశసంస్థానములు బాధ్యతాయుత ప్రభుత్వము

ఈ తీర్మానము శ్రీమణిలాలు కోఠారి గారిచే నుపపాదింపబడి శ్రీ సత్యమూర్తి గారిచే బలపరుపబడి ఏకగ్రీవముగ నామోదింపబడెను.

బ్రిటిషువస్తు బహిష్కారము

తీర్మానము రాజకుమారి చక్రవర్తి గారిచే నుపపాదింపబడి, అబ్దుల్ హమీదుఖాను శ్రీమతి యామినీ పూర్ణతిలకమ్మ, శ్రీమతి చటోపాధ్యాయిని గారలచే బలపరుపబడి ఏకగ్రీవముగా నామోదింపబడెను.

స్వరాజ్య ప్రభుత్వప్రణాళిక

జమ్నాదాసు మెహతాగారు (బొంబాయి) ప్రతిపాదన నుపపాదించిరి.

డా॥ వరదరాజులు నాయుడుగారు తీర్మానము నామోదించుచు అరవమున ప్రసంగించిరి.

ఆర్. కె. సింబకరుగారు (బొంబాయి) తీర్మానము నెదిర్చిరి.

ప్రతిపాదనకు వోటునకు బెట్టగా అంగీకరింపబడెను.

అటుపైని కార్యదర్శులు, కోశాధికారులు, రాబోవు కాంగ్రెసు సమావేశస్థలము గూర్చి అధ్యక్షుడు ప్రతిపాదింప అంగీకరింపబడెను.

అధ్యక్షుని అంత్యోపన్యాసము

అధ్యక్షులగు డాక్టరు అన్సారీగారు సభాకార్యక్రమమును ముగించుచు, తనయెడల ప్రతినిధులును సభ్యులును గన్పరచిన ఆదరణను, గౌరవమును ప్రశంసించి కృతజ్ఞతను వెలిబుచ్చిరి. ఈ సమావేశమున జాతీయ మహాసభవారు చాల ముఖ్యమగు తీర్మానముల గావించిరి. వారి వలన మారు స్వరాజ్యపు వాయులను సుస్థిరముగ స్థాపించితిరి అంతియగాక చాల పరుల సాధించితిరి. అట్టి తీర్మానములలో ముఖ్యమైనది హిందూ మహమ్మదీయ మైత్రి. భారతీయ అందరును ఏకమై ఈ తీర్మానము నాచరణలో పెట్టుటకు కృషి సల్పిన యెడల చాలవరకు స్వరాజ్యమును సాధించిన వారమయ్యెదము. రెండవ తీర్మానము రాయలు కమిషను బహిష్కార తీర్మానము. మరియొకటి, స్వరాజ్య ప్రభుత్వ నిర్మాణపట్టమును తయారు చేయుటను గురించి ఇందువలన మనము రాయలు కమిషను బహిష్కరించుటయే గాక మనకెట్టి ప్రభుత్వము గావలెనో ప్రపంచమునకు స్పష్టముగ ప్రకటించిన వారమైతిమి.

ఈ మూడు తీర్మానములను ఆచరణలో పెట్టుటకు రాబోవు సంవత్సరమంతయు చాల పట్టుదలతో పనిచేయవలసి యుండును. అయ్యా హాజరైన సంపూర్ణ ప్రతినిధులు తీర్మానముల గావించుటతో సరిపెట్టక దీని యందుగూడ ఆ తీర్మానముల నాచరణలో పెట్టుటకు తమ శక్త్యనుసారముగ [illegible] పనిచేయవలెనని ప్రార్థించుచున్నారు.

అధ్యక్షుని ముగింపుమాట అయ్యాక సంతుష్టులై [illegible] వందన [illegible] కృతజ్ఞత [illegible] జయజయ ధ్వానములతో కార్యక్రమము ముగిసెను.

వివిధ విషయములు

కలకత్తా గ్రంథాలయ మహాసభ

కలకత్తాలో జరిగిన అఖిలభారత మహాసభ అధ్యక్షులుగా [illegible] ఎన్నికైరి. అనే శీర్షికగా [illegible] గావించిరి.

జనరల్ అవారీగారు

ప్రజాస్వామ్య పంథమునావలంబించు మహారాష్ట్ర వారీగారు [illegible] దిన ములనుండి నిరశన వ్రతమును సాగించుచు చేతికి సంకెలలు తగిలించుకొని యున్నారని "నాగపూర్ మెయిలు" పత్రిక తెలుపుచున్నది.

మహాత్ముడు

మహాత్మ గాంధిగారు ౩ మాసముల వరకు అహ్మదాబాదు సబర్మతి ఆశ్రమమున విశ్రాంతి పొందెదరని తెలియుచున్నది.

దివ్యజ్ఞాన మహాసభ

ఈ సంవత్సరము [illegible] (మదరాసు) సమావేశమైన దివ్యజ్ఞాన మహాసభ యొక్క వార్షికోత్సవము దిశేంబరు [illegible] తేదీనాడు ఆడ్యారు లో జరుగునట్లు ప్రకటనగా జరిగెను. లెడ్బీటర్, అరండేలు ప్రభృతులు విచ్చేయుచున్న ప్రసిద్ధ దివ్యజ్ఞానసమాజనాయకులు ఈ సభల యందు పాల్గొని పెక్కు విషయములపై ఉపన్యాసములను ఇచ్చిరి. ౩౧ వ తేదితో అవ్వట జరిగిన వివిధ సభలన్నియు పూర్తియయ్యెను. రాబోవు సభలు డిసెంబరు నెలలో కాశీ క్షేత్రమున జరుగును.

నిరుద్యోగ మహాజన సభ

గత మాసము ౩౧ వ తేదీనాడు [illegible] కలకత్తా నగరమందు బెంగాలు దేశమందున్న నిరుద్యోగుల మహాసభ డాక్టర్ [illegible] గారి అధ్యక్షతక్రింద జరిగెను.

స్వరాజ్య విధాన ప్రణాళిక

కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు హిందూదేశ స్వరాజ్య విధానమెట్లుండవలయునో నిర్ణయించుటకై ఒక ప్రణాళికను సిద్ధము చేయవలెనని భారతదేశమందలి అన్ని సంఘములలోని సభ్యుల సభలో [illegible] సమాలోచనలకు గాను ఒక సంఘము నియమింపబడినది. ఆ సంఘము దేశములోని [illegible] సమావేశమగు నప్పుడు సరియైన తేదీ ముందు ప్రకటించబడును.

ఉచితము

ఉన్నవ లక్ష్మీనారాయణగారు [illegible] నిజాం రాష్ట్రమునందలి జనపది [illegible] ఆంధ్రులకు ఈ పుస్తకములు ఉచితముగా పంచబడును. ప్రతి ఆంధ్రుడును [illegible] వెంటనే వ్రాయుడు. [illegible]

నిజాం రాష్ట్రాంధ్ర జన కేంద్ర సంఘము, [illegible] హైదరాబాదు

అఖిలభారత గ్రంథాలయ మహాసభ

లాహోరు సమావేశము

(స్వంత విలేఖరి)

ఇరవయవ అఖిలభారత మహాజన సభ [illegible] తేదీ సోమవారము సాయంకాలము ౬-౩౦ గంటలకు అఖిలభారత [illegible] మంటపమందు జరుపబడెను. శ్రీయుత ప్రమథనాథ బెనర్జీగారు (కలకత్తా) అధ్యక్షత వహించిరి. ప్రేక్షకులును, సభ్యులును అనేకమంది వచ్చియుండిరి.

గ్రంథాలయసభ గ్రంథ ప్రదర్శనమును ఉద్దేశించ బడినదిగాను అన్నివిధముల విజ్ఞానము వెదజల్లుటకు ఏర్పడినది. గ్రంథాలయోద్యమము బాగుగ నడచుచున్నది. తెలివి ప్రజలు తీసికొను గ్రంథముల సంఖ్యనుబట్టి తెలిసికొనవలెను. గ్రంథములను చదువవలెను అన్నులయొక్క మనస్సులు [illegible] అందు బాటులో నుండవలెను. దీనివలన చదువ ప్రోత్సాహము కల్గును.

దేశభాషలు

అభివృద్ధి గాంచుటయే ఈ యుద్యమముయొక్క ప్రధానోద్దేశ్యము. దేశభాషలద్వారా ప్రబోధము కలుగజేయుట ఇంకొక యుద్దేశ్యము.

తీర్మానములు

దేశమందంతటను ఉచిత గ్రంథాలయము లేర్పడవలెనని శాసన సభవారు ఉపాయము శాసనములను గావించవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

ఎక్కడెక్కడ గ్రంథాలయములు పోషించుటకు రాష్ట్రీయ శాసనసభవారు విరాళములను ధారాళముగ ఇవ్వవలెను.

స్థానిక సంఘములు, పురపాలక సంఘములు తమ ప్రదేశములందు గ్రంథాలయములను నెలకొల్పవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

జమీందారులు, సంస్థానాధీశ్వరులు, శ్రీమంతులు, సుశిక్షితులగువారును తమ ప్రదేశములందున్న గ్రంథాలయములకు భూరి విరాళముల నొసగవలెనని కోరుచున్నారము. దేశమంతటను జిల్లా తాలూకా గ్రామములందు గ్రంథాలయములను ప్రజలు నెలకొల్పవలెనని ఈ సభవారు కోరుచున్నారు. భాషల వారీగా కేంద్రసంఘముల నేర్పాటుచేసి పైన జెప్పిన గ్రంథాలయముల పనిని పరిశీలించి నడిపింపవలెనని కోరుచున్నారము. ఈ కేంద్రసంఘములన్నియు అఖిలభారత గ్రంథాలయ సంఘముతో జేరవలెననియు, తద్వారా ఈ యుద్యమమును అభివృద్ధి జేయుటకు ప్రచారమును సల్పవలెననియు కోరుచున్నారము.

భారతదేశ భాషలలోనే విద్యను గఱపవలెను. గ్రంథాలయోద్యమ ప్రచారకులు [illegible] చిన్న [illegible] దేశభాషల గ్రంథముల [illegible] యుండవలెను. [illegible]

అధ్యక్షోపన్యాసము

పూర్వము భారతదేశమందు అనేక స్థలములందు గ్రంథాలయములుండెను. ఆ కాలమందు అనేక గ్రంథములు వ్రాయబడినవి. ఆనాటి జ్ఞానాభివృద్ధికి తోడ్పడిన వానిలో విద్యార్థులు, గ్రంథాలయములును ముఖ్యమైనవి. [illegible] గ్రంథాలయముల [illegible] ప్రాచీన [illegible]

ఇప్పుడు విదేశములు సాధించిన అభివృద్ధి దృష్ట్యా [illegible] గ్రంథాలయములు విస్తరించి వర్ధిల్లుచున్నవి. [illegible]

ఈ సమయమున అనేక దేశములందుగల గ్రంథాలయాభివృద్ధి గూర్చి జెప్పెదను. పాశ్చాత్యదేశములు ముఖ్యముగ 17 వ శతాబ్దము మొదలు గ్రంథాలయోద్యమమును [illegible] అభివృద్ధి చేసినవి. జర్మనీదేశము ప్రాన్సుదేశము ఇంగ్లండు దేశము, అమెరికాదేశము ఈ గ్రంథాలయాభివృద్ధి గాంచినవి. ఇప్పుడిప్పుడే భారతదేశమందు నగల మైసూరు, బరోడా, తిరువాన్కూరు మొదలగు సంస్థానములు యుద్యమము అభివృద్ధి గాంచుచున్నది. సంతోషించుచున్నాను. వారు పురాతన గ్రంథములను ప్రోగు చేసి, కొన్ని ప్రచురించి ఇదివరకు గల గ్రంథములను అభివృద్ధి చేయుటకు తోడ్పడినది.

గ్రంథాలయములు ప్రజలకు ఉపయోగకరము గా నుండవలెను, సామాన్యజనులకు ఉపయోగముగ నుండవలెను. సామాన్యమైన పెద్ద పట్టణములందు గ్రంథాలయ కేంద్రస్థానములను నెలకొల్పి జిల్లాలో ప్రభుత్వమువారు చేతను మునిసిపాలిటీవారి చేతను ప్రతి గ్రామమునందైనను, పట్టణమందైనను గ్రంథాలయములను నెలకొల్పవలెను ప్రజలు గ్రంథాలయము ముందడుగు వేయవలెను.

ప్రభుత్వమువారు ఈ గ్రంథాలయోద్యమమును అభివృద్ధి జేయుటకు పూనుకొనవలెను. కొన్ని దేశముల ప్రభువులు వారి యొక్క సహాయముతో నుండవలెను. ఉదారస్వభావులు, దానశీలురు అగు ధనాఢ్యులు విరివిగా చందాలనిచ్చి పోషింపవలసి యున్నది.

తరువాత గ్రంథాలయోద్యమమును జయప్రదముగ జరుపుటకు కొన్ని తీర్మానములు ఉపపాదింపబడి ప్యాసు కాబడెను.

కావలెను

ఇద్దరు కన్యకలు, ఈ కన్యకలు విద్యావతులై రజస్వలలై యుండవలెను. వీరి తల్లిదండ్రులు, అన్య సమాజములో గాని బ్రహ్మ సమాజములో గాని చేరి ప్రజ్ఞావంతులైనను ధనికులైనను బాధకము లేదు.

వెంకటము నాయుడు బ్రహ్మసమాజములో చేరనున్న ఉత్తర స్థలములందున్న బాల్య వితంతువులైనను కొదువలేదు. అయితే ఈ కన్యకలు మాత్రము రజస్వలలై విద్యావంతులై యుండవలయును.

వరులు ఇద్దరు, ఇంగ్లీషులో బీ. ఏ. చదువుకొని [illegible] ఉద్యోగము [illegible] 12౦ రూపాయలు జీతము పొందుచున్నారు. [illegible] సంవత్సరములు, [illegible] బి. ఏ. చదువుచున్నారు. [illegible]

ఇతర వివరము లుత్తర ప్రత్యుత్తరముల వలన తెలిసికొనవచ్చును. [illegible]

ఇట్లు,
[illegible] రావుగారు
C/o గోలకొండ పత్రికాఫీసు
[illegible]
హైదరాబాదు (దక్కన్)

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర పుష్య శు|| ౧౨

బుధ వారము

దేశీయ మహా సభ

౪౨వ దేశీయమహాసభ ముగిసినది. అప మహోత్సాహ్యముతో నంతరించిన యనేక సుగుణములు మరల సమావేశమున పొడసూపినవి. ప్రతినిధులలోను, ప్రేక్షకులను, దేశమందలి ప్రజలలో మరల నుత్సాహము జనించినది. భారతదేశ సమస్యల యెడ అభిమానము, స్వాతంత్ర్యముగూర్చి పట్టుదల మరల మొలకలెత్తినవి. క్షుద్ర వివాదములందలి భేదాభిప్రాయములు వెనుకకునెట్టి, భరతఖండ విముక్తికై వివిధపక్ష నాయకులు నేకమైరి. కాంగ్రెసు, జాతీయ సహకార, మితవాదపక్షముల వారెల్లరు నేకమయి దేశశృంఖలముల ఖండింప బద్ధకంకణులైరి. హిందువులు, మహమ్మదీయులు తమ బుద్ధిలేని పోరాటములకు సిగ్గుపడి, పశ్చాత్తాపముజెంది, హృదయ పూర్వకముగ సఖ్యమవలంబించిరి. ఇట్లు వివిధ రాజకీయ పక్షములందును వివిధసంఘములందును ఐకమత్యము కుదిరినది. ఈ ఐకమత్యము బలహీనమగుచున్న దేశీయమహాసభకు నూతన తేజమొసగినది. కృశించుచున్న రాజకీయాంగములకు నవజీవనమొసాదించినది. బహలి, వాలిపోవుచున్న సంఘములకు ప్రాణముపోసినది. దేశమంతట నెలకొనియున్న అలక్ష్యభావము, మాంద్యము పారద్రోలి నొక నవ హర్షరమును ఆవేశముతో విజృంభింపజేసినది. ఇదియే స్వరాజ్యభవనమునకు పునాది. ఇదియే మద్రాసు కాంగ్రెసు మొదటి విజయము.

కాంగ్రెసు కార్యక్రమమింక నూతనపద మవలంబించినది. ఉపన్యాసములుతోంటి నిర్జీవ శబ్దపరంపరలు కావు. చర్చలు పూర్వపు అభావపూరితములుకావు. తీర్మానములు గాలిమేడలకు సంబంధించినవికావు. చిన్నలు, పెద్దలు, అందరు ప్రస్తుతపు సమస్యల ప్రాబల్యము గ్రహించి, తత్పరిష్కార బాధ్యత వహించి, ప్రస్తుత కర్తవ్యానుకూలముగ కార్యక్రమము నేర్పరిచిరి. మాటల పోరాటమునుండి కార్యధోరణిని బహుట కెంతయు శుభావహము. ఇక్కను పెద్ద ప్రభుపుధాటి, జాతీయసమస్యల గగ్గోలు, ఈ మార్పుకు కారణము.

కాంగ్రెసు నెదుర్కొనిన మొదటి సమస్య హిందూమహమ్మదీయపోరాటము. ఈ తగవులాటకు మొదటి కారణము మత సంబంధమైనది. కాని తాము ప్రబలముగ దలంచిన దొక క్షుద్ర కారణమని రెండు సంఘముల వారిప్పుడు గ్రహించిరి. ప్రతిసంవత్సరము బలియగుచున్న ౪౨ లక్షల గోవులలో ౪౦ లక్షలు బ్రిటీషు పటాలములకనియు, ౨ లక్షలు మాత్రమే తదితరుల కనియు, హిందువులు గ్రహించిరి. అను దినము మసీదుల ముంగల హోరుమని చెలరేగుచున్న యీ ఘోషకంటె, వాయిద్యముల ధ్వని ప్రబలము కాదనియు ముసల్మానులు గ్రహించిరి. గోరుతో బోవలసిన గొడ్డలిదనుక తీసికొని వచ్చినది తమ తెలివితేమియేనని తెలిసికొని సౌమనస్యముతో నొకయొడంబడికగావించుకొనిరి. ఉభయసంఘముల యనస్యూతి, ఆత్మగౌరవము, ఔదార్యము యిక మీదట దేశశాంతికి రక్షణకర్తగ నుండగలవు.

కాని యీ కలహములకు ప్రబల కారణములువేరు. ఈ విషవృక్షబీజము ప్రత్యేక ప్రాతినిధ్య సూత్రము. నాటబడినది. సూత్రము సాంఘిక స్పర్థలను, అసూయను, పెంచి, జాతీయభావమును నశింపజేసినది. ప్రతినిధి గత్యంతరములేక మత చాందసునిగ నుండవలసి వచ్చినది. ఈ విషకటకము నిప్పుడు పెరికి పారవైచిరి. సంయుక్త ప్రాతినిధ్య సూత్రము ప్రతిపాదించి, సంయుక్త జాతికి దోహదమొసగిరి. ముస్లిము సంఘమునకు కొన్ని స్థానములు ప్రత్యేకించుట తాత్కాలిక యేర్పాటు మాత్రమే. రెండు సంఘములకు సఖ్యము కుదిరిన కొలది, యీ నియమము యొక్క ఆవశ్యకత లోపించును.

'సైమను కమిషనుయెడ నెట్లు ప్రవర్తింపవలెను' అనునది కాంగ్రెసు పరిష్కారమునకువచ్చిన రెండవ సమస్య. గృహమును తిరస్కారమేయని తీర్మానించుటలో కాంగ్రెసు తన శేముషీ విశేషము గనబఱచినది. బకెన్హెడ్ పోల్డ్మనంతమును ఆత్మగౌరవము గల భారతీయుడెవ్వడును సహింపలేడు. వెజ్జాన్నువాగ్వాద స్తోత్రాపాయి, దూషణలకు పాల్పడియు సహకార పద్ధతినే యవలంబించిన మితవాదులును సహింపజాలరు. ఆత్మగౌరవము కాంక్షకకారు దేశాభిమానము కోల్పోకుండ నీ బహిష్కార పద్ధతి అవలంబింపక తప్పదు మనస్సాక్ష్యమునకు వారు నెలవిచ్చిరి. కావున సభలు కమిషనును బహిష్కరింప తీర్మానించుటకు కారణము నుండెను. బ్రిటీషు ప్రభుత్వ దేవతో పాసకాచార్యులగు బిర్కెన్హెడ్ ప్రభువుగారు కమిషను "పార్లమెంటుకు సలహానొసగు సంఘము మాత్రమే"యని ఒప్పుకొనక తప్పదు కాదు. ఇట్టి సలహాసంఘములతో సరసమాడుటకు, మేమియ్యకొనము మాకు సమయము కూడలేదు. ఈ కమిషను ముందట సాక్ష్యమొసగినను, ఒసగకపోయినను ఒకటియే, చింతామణిగారు సూచించినట్లు సాక్ష్యము వలన నొక హాని కూడ కలుగును. అన్ని పక్షములవారి సాక్ష్యము గొనియు, హిందూ దేశము స్వరాజ్యమునకు అర్హముగ లేదని తీర్మానింపవలసి వచ్చెనని, కమిషను వారు ప్రకటింతురు. కావున కమిషనుకు సహకార మొసగుట వలన లాభముగలేదు. బహిష్కరించిన ఆత్మగౌరవమన్న మిగులును.

హిందూ దేశముపై బాధ్యతను (అనగా అధికారమును) బ్రిటీషు పార్లమెంటు వారొన్నటికిని వదలుకొన జాలరని, బ్రిటీషు సచివుల సమరశేఖము ఘోషించుచుండగా, సంపూర్ణ స్వాతంత్ర్యమే మా లక్ష్యమని, శంఖనాదముతో కాంగ్రెసు బదులుచెప్ప వలసివచ్చెను. మాకు [illegible]సంబున్న మాకొక ఆశ గలదని ప్రకటింపవలసి వచ్చెను. ఈ ప్రకటన ననుసరించి వచ్చునది కేవల స్వరాజ్య ప్రణాళిక.

ఇట్టి తీర్మానము లన్నియు సమంజసముగను, సంతర్పాను గుణ్యముగను నున్నవి. అయినను ఈ సమావేశ జయాపజయములు, ఈ తీర్మానముల పరిణామము మీదనే యాధారపడి యున్నవి. ఈ తీర్మానములు నేటి ఉత్సాహముతోనే యంతరించిన, ఈ సమావేశ శ్రమయంతయు వ్యర్థము. లేదా యవి నశించునట్లు ఆటంకము ప్రతిఘటించి యధిగమించి సఫలము గాంచినచో, నేటి సమావేశమున నొక యఖండ విజయమును, భారతదేశమునకు అసమాన శుభమును చేకూరును. ఈ భారము దేశీయులమైన మా గెను కార్యనిర్వాహక సంఘముపై నను గలదు.

స్థానిక వృత్తాంతములు

మహిళా విద్యాభివర్ధనీ సంఘము
హైదరాబాదు

ఢిల్లీ నగరమున హర్ యెక్సలెన్సీ లేడీ యిర్విన్ గారి పోషకత్వ క్రింద జరుగనున్న అఖిల భారత మహిళా మహాసభ యొక్క ఉద్దేశముల బలపరుచుటకై స్థానిక ప్రాముఖ్యతగల విద్యా సమస్యలనుగురించి చర్చించుటకు, ఆ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొనుటకును, హైదరాబాదు నగరమునందలి మహిళా విద్యాభివర్ధనీ సంఘమువారు, ఈ జనవరి ౧౯-౨౦ గురువారము నాడు సైఫాబాదులోని [illegible] వాడీయందు విద్యా మహాసభను సమావేశ పరుచుచున్నారు.

డాక్టర్ దొరసానిగారు అధ్యక్షతను వహించుటకు దయచేసి అంగీకరించిరి. గనుక సోదరీమణులందరు సభను జయప్రదము చేయుటకై ప్రార్థన.

మొదటి సమావేశము—ఉదయము ౧౦ గం|| నుండి ౧ వరకు.

రెండవ సమావేశము—సాయంత్రము 3 గం|| నుండి ౬ వరకు

బేగం ఎ. హైదర్ నవాజ్ జంగ్
అధ్యక్షురాలు.

ఎ. సూఫీ కతి, బి. ఏ., (ఆనర్స్)
ఏ. యం. చీనాయి కతి,
కార్యదర్శులు.

వకాల్తిపట్టా రద్దుపరచుట

సయ్యద్ హాజీహుసేన్ వకీల్ దర్జె సువ్వం గారి వకాల్తీ పట్టా హైకోర్టు వారిచే రద్దుపరచబడి యుండెను. మహారాజా వారి సర్కారులో యపీలు చేయగా శ్రీ మహారాజా బహద్దురుగారు హైకోర్టుగారి చర్యనే ఖాయపరచిరి

మరణములు

రిజిస్ట్రేషన్, స్టాంపు శాఖాధ్యక్షులగు డాక్టరు [illegible] గారు బుధవారము స్వర్గస్థులైరని తెలుపుటకు చింతిల్లుచున్నాము

నవాబు హైదరుజంగు బహద్దురుగారు మొన్న గురువార ముదయమున అకస్మాత్తుగా మరణించిరని తెలుపుటకు శోకించుచున్నాము. సిటీ కాలేజి యాంగ్ల పండితులగు సిద్దిక్ హుసేన్ ఎం. ఎ. గారు క్షయ రోగము వలన యకస్మాత్తుగా నిన్న దినము సికింద్రాబాదు కె. ఎమ్. ఇ. ఆస్పత్రిలో మరణించిరి.

క్రైస్తవ వేష యాభి రోగము

పోలీసుబల్దా మొదటి తాలూకా గారి వద్ద నొక యభియోగము 302 సెక్షను క్రింద (తాజీరాత్ ఆసఫియా) విచారింప బడుచున్నది. పోలీసువారి రిపోర్టు ప్రకారము దాఖలుచేయ బడినది. [illegible] షరీఫ్ యను నొకడు [illegible] న్యాయస్థాన మందలి [illegible] (ఉస్మానియా) [illegible] తనకు [illegible] (వదు) [illegible] యున్నదను [illegible] యుతనికిరొక పూర్వమే మరణించి యుండెను. మొన్నటి వాయిదాలో యున్నత న్యాయస్థానపు [illegible] వారు [illegible] సాక్ష్యము జరిగినది [illegible] వాదు వాయిదా వేయబడినది.

కాంగ్రెసు తీర్మానములు

I
బహిష్కార తీర్మానము

భారతీయుల స్వాతంత్ర్యకాంక్షను సంపూర్ణముగ నిరాకరించి బ్రిటిషు ప్రభుత్వము స్టాట్యుటరీ రాయల్ కమిషనును నియమించుట వలన ఈ కమిషనును సర్వ విధములను, అన్ని వేళలను బహిష్కరించుటయే భారత దేశముయొక్క ఆత్మగౌరవమును సంరక్షించు కొనగల మార్గమని కాంగ్రెసువారు తీర్మానించు చున్నారు. భారతీయు లందరును భారత దేశమందలి కాంగ్రెసు సంఘము లన్నియును ఈక్రింది విధమున వర్తింప గోరుచున్నారు

1 కమిషనువారు భారత దేశమున దిగుబడిన దినమందు ప్రజలలో బహిష్కరణోద్యమమును సాగించవలయును. కమిషనువారు భారత దేశములో సందర్శించబోవు ప్రతి పట్టణమునందును అట్టి ప్రయత్నములనే జరుపవలెను.

2 వివిధ రాజకీయ పక్షముల వారెల్లరును కమిషనును తుదముట్ట బహిష్కరించుటకై ప్రోత్సహించుటకు ప్రచారము చేసి ప్రజాభిప్రాయమును బలపరుపవలెను.

3 శాసన సభలయందుండెడి సభ్యులందరును దేశమందలి రాజకీయపక్ష నాయకులును, సంఘ ప్రముఖులును, తదితరు లందరును కమిషను సమక్షములో సాక్ష్య మొసగరాదు ప్రత్యక్షముగను, అంతరంగికముగను పరోక్షముగను వారితో సహకారము గావింపరాదు. వారు గౌరవార్థ మొసంగిన విందులందు పాల్గొనరాదు.

4 రాయల్ కమిషను సందర్భములో శాసన సభలనుండి నియమింప బడనుండు ఉపసంఘముల నియామకమున కనుకూలముగ వోట్లొసంగరాదు. అట్టి ఉపసంఘములందు సభ్యులుగ నుండరాదు. కమిషను సందర్భములో తేబడు గ్రాంటులను శాసనసభ్యులు నిరాకరింపవలయును.

5. సైమను కమిషను ఈ దేశమందుండు నంతవరకును కాంగ్రెసు సభ్యులందరును శాసన సభలందు తమ సభ్యత్వము రద్దు గాకుండ నుండగలందులకు తప్ప లేక మంత్రివర్గము కోడించుట తప్ప లేక 4 క్లాజులో వివరింపబడిన ఏ కార్యమునకు గాని తప్ప ఇతర సమయములందు శాసనసభలకు హాజరుగారాదు.

6. బహిష్కరణోద్యమము ఫలవంతముగ ప్రారంభముగ నుండుటకై సాధ్యమైనంతవరకు ఇతర పక్షముల యొక్కయు సంఘముల యొక్కయు సహకారముకొరకు వారితో సంప్రదించి అట్టి సహకారమును బొందుటకై కార్యనిర్వాహక వర్గమువారికి అధికార మొసంగబడుచున్నది

II
స్వాతంత్ర్యము

కాంగ్రెసుయొక్క లక్ష్యము సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యము.

III
బ్రిటిషువస్తు బహిష్కారము

రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలు తమతమ స్థానిక పరిస్థితుల ననుసరించి బ్రిటిషు వస్తువుల బహిష్కరణ కేర్పాటు చేయవలయును.

IV
బర్మా విభాగము

బర్మాను ఇండియానుండి విడదీయుటకు జేయబడుచున్న ప్రయత్నములను కాంగ్రెసు అంగీకరింపజాలదు.

పశ్చిమోత్తర సరిహద్దులలో ప్రత్యేక రాష్ట్రమును నిర్మించుటకుగూడ నొప్పుకొనజాలదు.

V
సంస్థానముల సంస్కరణము

స్వదేశ సంస్థానాధిపతులు తమ క్షేమముకొరకును, తమ ప్రజల యభివృద్ధి కొరకును తమ సంస్థానములలో ప్రజాప్రతినిధి సభలను, బాధ్యతతో గూడిన ప్రభుత్వములను సాధ్యమైనంత త్వరలో నెలకొల్పవలయునని ఈ సభవారు తీర్మానించు చున్నారు

VI
బెంగాలు నిర్బంధితులు

1918 సం|| పు ౩వ రెగ్యులేషను క్రిందను 1925 సం|| పు బెంగాలు క్రిమినలు లాసవరణ చట్టముక్రిందను నిరపరాధులగు నెందరో కాంగ్రెసు సేవకులను విచారణలేక అంతులేని కాలమునకు కారాగారముల పాల్జేసి నిర్బంధ విధానము ననుసరించుచున్న ఇండియా గవర్నమెంటు యొక్కయు, బెంగాలు ప్రభుత్వము యొక్కయు పరిపాలనా విధానమును జాతీయ మహాసభవారు తీవ్రముగ ఖండించు చున్నారు. ప్రభుత్వ నిర్బంధ విధానమునకు గురియైనవారి స్వాస్థ్య విమోచనమునకై పలు కష్టముల నొందజేయు ప్రయత్నములను లొంగుచున్నట్టి వారందరకును సానుభూతిపూర్వకముగ ధన్యవాదముల నందజేయు చున్నారు

1925 సం|| పు బెంగాలు క్రిమినల్ లాసవరణ చట్టముక్రింద నిర్మింపబడిన ప్రత్యేక న్యాయస్థానము లచే శిక్షింపబడిన రాజకీయ నిర్బంధితుల యొక్కయు, విచారణ లేక నిర్బంధము పాలొనర్పబడిన ప్రవాసితుల యొక్కయు సత్వర విమోచనమును కాంగ్రెసు వారు కోరుచున్నారు

1818 సం|| పు వంగదేశ సంస్థాన నిర్బంధితుల ౩వ రెగ్యులేషనుక్రింద సర్దార్ శార్దూలసింగు గారిని నిర్బంధించినందులకు ప్రభుత్వమువారి చర్యను కాంగ్రెసు సభవారు తీవ్రముగ ఖండించు చున్నారు.

VII
హిందూ ముస్లిము సఖ్యము
రాజకీయ హక్కులు

ముందు సూచింపబడు రాజ్యాంగ విధానము ననుసరించి రాష్ట్రశాసన సభలయందును కేంద్ర శాసన సభలయందును సమష్టి నియోజక వర్గముల నేర్పాటు చేయవలెను

రెండు పెద్ద సంఘములకు శాసన సభలయందు వారివారికిగల న్యాయమగు హక్కులకు నిశ్చితిగా కలుగుటకై వారు కోరినచో సమష్టి నియోజక వర్గములందే ఆయా సంఘములకు జనసంఖ్య ననుసరించి ప్రతినిధులసంఖ్య ప్రత్యేకించి యుంచవలెను.

పంజాబులో అల్పసంఖ్యాక సంఘములకు అనుకూలముగ కొన్ని సౌకర్యములను ఒసంగవచ్చును. శాసన సభా ప్రాతినిధ్యము విషయమున అల్ప సంఖ్యాక సంఘములకు నిర్ణీత సంఖ్యకన్న హెచ్చు ప్రాతినిధ్యము గావలెనన్నచో తా మధిక సంఖ్యాకులుగానున్న యితర రాష్ట్రములందు ప్రతిపక్షమువారి కట్టి సౌకర్యము నొసంగుటకు అంగీకరించు కాలమున [illegible] వేర్పా

సమకొనవలెను. దాని ననుసరించియే పంజాబులోని అల్ప సంఖ్యాకులకు సౌకర్య మొసంగబడును. ఇతర మతములవారికి రాష్ట్రములందు యీ ఒడంబడిక ననుసరించి ప్రాతినిధ్యమునం కట్టుబాట్లు చేయబడునో కేంద్రశాసన ప్రతినిధుల సంఖ్య విషయమున గూడ అట్టి వ్యవస్థయే యుండును.

పంజాబులో శాసన సభా స్థానముల ప్రత్యేకించుటను గూర్చి తీర్మానించునప్పుడు సిక్కులనుగూడ ముఖ్యమయిన అల్ప సంఖ్యా సంఘముగ నెంచి వారి హక్కులగూర్చి పూర్తిగ విచారించబడును.

పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రమునందు బ్రిటిషు బెలూచిస్థానమునందు యితర రాష్ట్రములలో వలెనే సంస్కరణముల ప్రవేశపెట్టవలెనని మహమ్మదీయ నాయకులు గావించిన కోరిక చాల న్యాయముగ నున్నదని కాంగ్రెసువారు దలంచుచున్నారు. వెంటనే ఆయా ప్రదేశములలో పరిపాలనా విషయమున యితర సంస్కారములతోబాటు న్యాయ పరిపాలనా విధానమునందును గూడ సంస్కారము ప్రారంభింపవలెను.

సింధును ప్రత్యేక రాష్ట్రముగ వేరు జేయవలెనను దానిగూర్చి, కాంగ్రెసువారు భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనమునకు తగిన అవసరము గలదని కాంగ్రెసువారు దలంచుచున్నారు. కాంగ్రెసు నిర్మాణమునందు యీ సూత్రము అంగీకరించబడెను. దానిననుసరించి, రాష్ట్రములను విభజించవలెను. అట్టి యేర్పాటును యే రాష్ట్రమైనను కోరినయెడల ఒసంగవలెను.

ముందుగ ఆంధ్ర, ఉత్కళ, సింధు, కర్నాటక రాష్ట్రములను ప్రత్యేక రాష్ట్రములుగ నేర్పాటు జేయవచ్చును.

స్వరాజ్య విధానమును తయారు జేయుటలో మత స్వాతంత్ర్యమును మతాచార స్వేచ్ఛను భగ్నము జేయునట్టి చట్టములను జేయుటకు భారత శాసనసభకు రాష్ట్ర శాసనసభలకు గూడ నెట్టి అధికారము నుండకూడదు.

ఆరాధనము, మతోపాసనము, సహచర్యము, మతదీక్ష, మతప్రచారము మున్నగువానిని యితరులకు అట్టివాని విషయములో భంగము కలుగకుండ నెరవేర్చుటకు వ్యక్తులకుగల స్వాతంత్ర్యమే మతస్వాతంత్ర్యము.

రాష్ట్ర శాసన సభయందుగాని కేంద్రశాసన సభయందుగాని ఏదేని యొక సంఘమునకు జెందిన సభ్యులలో $3/4$ వంతు సంఖ్య అభ్యంతరము దెలిపిన యే సాంఘిక విషయములను సంబంధించిన తీర్మానములుగాని - బిల్లులుగాని సభలో చర్చకు దేరాదు. [illegible] "సాంఘిక విషయములకు సంబంధించినవి" అనగా శాసన సభలలోని హిందూ మహమ్మదీయ సభ్యులచే [illegible] యెన్నుకొనబడిన [illegible] అని అర్థము.

మసీదుల ముందు హక్కులు

తమ యిష్టము వచ్చినచోట వాయిద్యములతో ఊరేగింపు జరుపుకొను హిందువుల హక్కులకును, తమ యిష్టము వచ్చినచోట గోవధ జేయుటకు లేక బలిచేయుటకు గల మహమ్మదీయుల హక్కులకును భంగము కలుగకుండ, వీలయినంతవరకు గోవధ విషయమున హిందువుల కోర్కెను మన్నించవలెనని మహమ్మదీయులును, మసీదులయొద్ద వాయిద్యముల విషయమున వీలయినంతవరకు మహమ్మదీయుల అభిప్రాయమును మన్నించవలెనని హిందువులును తమ తమ సంఘములవారిని హెచ్చరించుచున్నారు.

కావున హిందువులు మహమ్మదీయులు గూడ ఏ విషయమునందును దౌర్జన్యమునకుగాని బలవంతమునకుగాని గడంగరాదని కోరుచున్నారు. [illegible] మతములను సహేతుకముగ వాదించి బోధజేసి ప్రోత్సహించి తమ మతములో కలుపుకొనుటకు ప్రతి వ్యక్తికిని ప్రతి సంఘమునకును హక్కుగలదు. కాని యెవ్వరుగూడ బలవంతముగ గలుపుకొనరాదు. మతాంతరము లగుచున్నప్పుడు బలవంతముగ వాదించరాదు. మోసముజేసిగాని ధనాశ జూపిగాని మతాంతరీకరణము లొనర్పరాదు. 18 యేండ్లలోపు వారిని వారి తలిదండ్రులతోను దప్ప విడిగా అన్యమతములలోనికి చేర్చుకొనరాదు. 18 ఏండ్లలోపు వారు అనాథలుగ దొరికినప్పుడు వారిని వారి మతమువారికి కొప్పగించవలెను. ఒక మతము నుండి వేరొక మతములోనికి మార్చునప్పుడు ఆ వ్యక్తిని గూర్చిగాని, స్థలమును గూర్చిగాని, సమయమును గూర్చిగాని యెట్టి రహస్యముండరాదు. ఆ కార్యము నెరవేరిన పిదప అమితోత్సాహ ప్రదర్శన చేయుచు నుండరాదు.

మతాంతరీకరణము గూర్చి బలవంతముగ లేక రహస్యముగ జరిగినదని గాని మోసముచే జరిగినదని గాని అక్రమముగ జరిగినదని గాని ఫిర్యాదులు వచ్చినచో, లేక 18 లోపువారిని అన్య మతస్థులు స్వీకరించినచో, ఆ విషయమును కాంగ్రెసు కమిటీవారిచే నియమింపబడు మధ్యవర్తులు విచారించి పరిష్కరించవలెను.

VIII

దక్షిణాఫ్రికాలోని భారతీయులు

దక్షిణాఫ్రికాయందు ప్రభుత్వమువారు భారతీయుల నెక్కువాదరముతో జూచుట కభిలాష గలవారని దెలుపుటకు నిదర్శనముగ నంగీకరింపబడిన ఇండోయూనియను ఒడంబడికను యీ కాంగ్రెసు సభవారు అంగీకరించుచు భారతీయ నివాసులకు యూనియను ప్రభుత్వమునందు వోటింగు అధికారము గల యితర ప్రజలతో సరిసమానముగ హక్కులొసంగినగాని సంతృప్తి నొందజాలమని తమ అభిప్రాయమును దెలుపుచున్నారు. యూనియను ప్రభుత్వమువారు వర్ణభేదమున చట్టము భారతీయులను హోటల్సులో నౌకరులుగ నియమింపరాదని విధించు చట్టము, మునిసిపలు సిలముల ప్రత్యేకించు సెటిలు చట్టము మున్నగు జాతిభేదము ననుసరించు కొనియున్న చట్టములను రద్దుపరచి ఉభయ దేశముల మధ్య మైత్రిని గల్గిన సఖ్యమును పెంపొందించవలెనని కోరుచున్నారు.

తూర్పు ఆఫ్రికాలోను దక్షిణాఫ్రికాలోను భారతీయుల ప్రతినిధిగ పదకము జేయుటకు నెక్కువ పాటుపడిన దీనబంధు సి. ఎఫ్. ఆండ్రూసుగారికి కాంగ్రెసువారు హృదయపూర్వకముగ కృతజ్ఞత దెలుపుచున్నారు.

IX

తూర్పు ఆఫ్రికాలోని భారతీయులు

తూర్పు ఆఫ్రికాను ఫెడరేషను కమిషను భారతీయ ప్రతినిధి లేకుండ నియమించి, [illegible] ప్రభుత్వమును తెలుపుచు నచ్చటి అమాయికు లగు దేశీయులను యూరోపియనులు చేరకమును [illegible] వారితో అనేక కష్టములకు గురిచేయుచున్నారు. [illegible] కాంగ్రెసువారు [illegible] నిరసించుచున్నారు. [illegible] నిరసించుచు తూర్పు ఆఫ్రికా భారతీయులు సంపూర్ణ స్వత్వము కొరకు ఆందోళన పూర్తిగ కొనసాగించవలెనని నమ్ముచున్నారు.

X

స్వరాజ్య ప్రణాళిక

దేశమునందు గల వివిధ రాజకీయ పక్షములు స్వరాజ్య ప్రణాళికను తయారుచేయుట కక్షేపించుచుండుటచే కార్యనిర్వాహక సంఘమువారు పరిశీలించుటకు సంఘమును నియమించిన, ఈ ప్రణాళికను ఇతర పక్షములవారిని జాతీయ మహాసభవారు సమగ్రముగ నంగీకరించి ఇతర రాజకీయ కార్మిక సాంఘిక పక్షములచే [illegible] నిమిత్తము నియమింపబడు ప్రత్యేక సంఘములతో గలసి చర్చించి స్వరాజ్య ప్రణాళికను తయారు చేయవలసినదని కార్య నిర్వాహక సంఘమువారిని గోరుచున్నారు. ప్రణాళిక యందు ప్రజల పౌరస్వత్వ హక్కులను గూడ నిర్వచించవలెను. అవిధముగ తయారుచేసిన ప్రణాళికను చర్చించుటకు మార్చి నెలలోగా ఢిల్లీలో ప్రత్యేకముగ నొక కన్వెన్షను సమావేశపరచవలెను. ఆ సమావేశమునకు అ. భా. జాతీయ సంఘ సభ్యులు [illegible] ఇతర సంఘనాయకులు ప్రతినిధులు కేంద్ర రాష్ట్రీయ శాసన సభయందలి ప్రజా ప్రతినిధులు ఆహ్వానింపబడవలెను.

XI

కార్యదర్శులు

గత వత్సరము కార్యదర్శులుగ నుండి అమూల్యమగు సేవ యొనర్చిన ఎ. రంగస్వామి అయ్యంగారు, వల్లభాయి పటేలు గార్లకు కృతజ్ఞత దెలుపుటకు తీర్మానింపబడెను.

1928 సం॥కు 1 షుయబ్ ఖురేషి 2 [illegible] 3 సుభాషుచంద్ర బోసు గార్లను కార్యదర్శులుగ నెన్నుకొనవలెనని తీర్మానింపబడెను.

కోశాధికారులు

1928 సం॥కు జమ్నాలాలు బజాజ్, రేవాశంకర జగ్జీవను గార్లను కోశాధికారులుగ నెన్నుకొనవలెనని తీర్మానింపబడెను.

రాబోవు కాంగ్రెసు

రాబోవు కాంగ్రెసును కలకత్తాలో జరుపవలెనని తీర్మానింపబడెను.

విజ్ఞప్తి

హైదరాబాదులో పేరుపొందిన పలువురు, [illegible] జిల్లాల [illegible] కావున [illegible] నెల 4 [illegible] పెద్దలు కాలస్వస్థులైనందున [illegible] రోజులవరకు [illegible] దాతలను ప్రార్థించుచున్నాము.

వ్యవస్థాపకుడు

సంస్థాన వాసుల మహాసభ

సంస్థానాధిపతులకు విజ్ఞప్తి

26వ తేదీని యుదయము గోకలే హాలులో అఖిల భారత సంస్థానవాసుల మహాసభ శ్రీనివాస అయ్యంగారి యాజమాన్యమున ప్రారంభింపబడెను. వివిధ ప్రాంతముల యందుండి సంస్థానవాసులగు ప్రముఖులు సభకు వచ్చిరి. ఆహ్వాన సంఘాధ్యక్షుడగు సత్యమూర్తిగారు సంస్థానవాసుల యిబ్బందులను వ్యక్తపరచి, అందులకు సాధకముగ భారత సర్వస్వము క్రిందనుగా నియమింపబడవలసిన కేంద్ర ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాంగమునందు సంయుక్తమై యుండుటయే యని సూచించిరి. పిమ్మట శ్రీనివాస అయ్యంగారి యాధ్యక్షోపన్యాసానంతరము విషయనిర్ణయ సంఘమువారు సాయంకాలము సభలో గూడదలచి, యప్పటికి సభ చాలించిరి.

27వ తేదీని సభ మరల సమావేశమయి యీ తీర్మానముల గావించిరి.

1. "స్వరాజ్య విధానమును సిద్ధపరచుటను గూర్చి కాంగ్రెసు మున్నగు పక్షములతో నాలోచించి వారితో కలసి పనిచేయుట కీసభవారొక ఉపసంఘము నేర్పరచు చున్నారు."

2. "బట్లరు సంఘమువారు సంస్థానాధిపతుల హక్కులను గూర్చి మాత్రమే ఆలోచించుచు సంస్థానముల ప్రజలహక్కులను గూర్చి ఆలోచింపకుండుట అక్రమము."

3. "సంస్థానముల ప్రజలకు కాంగ్రెసులో సరియగు ప్రాతినిధ్యము లభించుటకై సంస్థానములకు సంబంధించిన విషయములను కాంగ్రెసు సభలలో చర్చించుటకును వీలగునట్లు కాంగ్రెసు నిబంధనలను సవరింపవలెను."

4. "సంస్థానాధిపతులు దీర్ఘకాలము విదేశములలో నివసించుచుండుట వలన ప్రజలకు నష్టములు కలుగుటయు ద్రవ్యమధికముగా దుర్వ్యయమగుటయు గూడ కలుగుచున్నది. కావున యీ పద్ధతిని సభవారు తీవ్రముగా నిరసించుచున్నారు."

5. "హిందూ సంస్థానములకు హిందువులను మహమ్మదీయ సంస్థానములకు మహమ్మదీయులను మాత్రమే వారసులుగా నుండవలెను. హిందూ మహమ్మదీయ న్యాయశాస్త్రములకు వ్యతిరేకముగా యితర జాతుల వారికి వారి సత్వముండ గూడదు. జాత్యంతర వివాహములు కూడవు. పుదుక్కోట రాజాగారు వివాహము చేసుకొనిన ఆస్ట్రేలియా స్త్రీకి కలిగినకుమారునికి సంస్థానాధిపత్యము నొసగజూచుట అనుచితము. పుదుక్కోట సంస్థానమువారు ప్రజాభిప్రాయము నెదిరించుటకు కఠినశాసనముల నుపయోగించుచుండుట అక్రమము."

6. "సుండూరు సంస్థానము చెన్నపురి రాష్ట్రమునందున్నది. ఈ సంస్థానము నందలి ప్రజలు కోరుచున్న ప్రకారము రాజకుమారీ సుశీలరాజీగారిని అధిపురాలిగా నంగీకరింపవలెను."

7. హైదరాబాదు సంస్థానము నందలి గద్వాలు సంస్థానమును పాయిగా సంస్థానములను సంస్థానాధిపతుల కుటుంబములకు నొసగవలెను."

8. నాభా మహారాజుగారిని పరిపాలకులు చాల చిక్కులపాలు చేయుచుండుట అనుచితము. ఆ సంస్థానము మరల మహారాజుగారికి వశపరుపవలెను.

9. సంస్థానాధిపతులకు ఇండియా ప్రభుత్వముతో సంబంధములేదు. బ్రిటిషు రాజ్యాధిపతితో వారికి ప్రత్యేక సంధి పత్రములు కలవను వాదము నిరాధారము. అది భారత స్వరాజ్యమునకు హానికరము.

ముగింపు

7-8-9 తీర్మానములను అధ్యక్షుడే యుపపాదించెను. శ్రీమాన్ సత్యమూర్తిగారు సభను ముగించుచు చాలసేపు ముచ్చటించిరి. బ్రిటిషు యిండియాలో నుండు భారతీయులకు ఒక్కడే యజమానియే, సంస్థానములలో నుండు భారతీయులకు యిద్దరు యజమానులు. సంస్థానాధిపతులను బ్రిటిషు గొంతెత్తను వారు బానిసలవలె చూడదలచుచున్నారు గాన, సంస్థానాధిపతులు ప్రజలపైననే ఆధారపడవలెను. బ్రిటిషు యిండియాలో నుండువారికి స్వరాజ్యప్రాప్తి చాల కష్టము గాని సంస్థానములలో నుండువారికది కడు సులభము. సంస్థానాధిపతులు ప్రజాభిప్రాయమును సాధింపకున్నచో వారి అధిపత్యము త్వరలోనే అంతమొందును. సంస్థానాధిపతులు టోడీల ముఖస్తుతులకు భ్రమజెంద గూడదు. నిరంకుశము వారు కఠినచర్యల నవలంబింపక మానరు గాని ప్రజలు ధైర్యమును వదలగూడదు. అని సత్యమూర్తిగారు నుడివిరి.

ప్రచారక నివేదిక

శ్రీయుత లోకే గారి లక్ష్మారెడ్డిగారు

(కొత్తవసాయ ప్రచారకులు)

పాలకొండ

[illegible]

నిర్మల

[illegible] (Rail way) [illegible]

[illegible] (Educational), [illegible] (Irregation) [illegible] (Forest) [illegible]

[illegible] (Records) [illegible]

శ్రీ రామసేన

[illegible]

పాఠశాల

[illegible] (Primary) [illegible] (Private Schools) [illegible]

శ్రీ బాల సరస్వతీ నిలయము.

[illegible]

ప్రభుత్వావసరములు పూర్తి జేయును

ప్రపంచము నందన్ని సంస్థలును గ్రాహం బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. అమెరికాలోని కింగ్సు టౌనునందును బొంబాయినందును దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువదే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని మీకే తెలియును. అందువలన ఇతర రకముల బండ్లకన్న గ్రాహం బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముగలవియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.


బొంబాయి సైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౫౭, ౫౩, జేమ్సుస్ట్రీటు,

సికింద్రాబాదు (దక్కన్.)

[illegible]

టెలిఫోను నం. ౨౧



GROWTH

The growing public preference for Graham Brothers Trucks is strikingly told in the figures—

Year	Truck Sales	Gain
1921	1086	
1922	3401	213%
1923	6971	105%
1924	10791	55%
1925	24056	123%

The first nine months of 1926, with sales aggregating 29,336 trucks, show an increase of 78.4% over the corresponding period of 1925.

Progress—sound, swift, impressive.

Graham Brothers Trucks, with Dodge Brothers ¾-Ton Commercial Cars, meet 91% of all hauling requirements.

1-Ton Chassis 1½-Ton Chassis [illegible]
2-Ton Chassis
Delivered

GRAHAM BROTHERS TRUCKS

Built by Truck Division of Dodge Brothers, Inc.

SOLD BY DODGE BROTHERS DEALERS EVERYWHERE

REG No [illegible]

REG No M 21

గోలకొండ పత్రిక
ట్రూప్బజారు హైదరాబాదు, దక్కన్
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౬

శ్రీయుత

STAMP

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn